క్లుప్తంగా

సీపీఎస్ రద్దు చేయాలి

నల్లగొండ టూటౌన్ : సీపీఎస్ విధానం రద్దు చేయాలని కోరుతూ సీపీఎస్ఈయూ జిల్లా కమిటీ సభ్యులు ఆదివారం శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు తదితరులు ఉన్నారు.

ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

మునుగోడు : మండలంలోని పలివెల గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు ఆదివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నారబోయిన రవి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ విగ్రహ ఏర్పాటుకు రూ. 25వేలు అందజేస్తానని ప్రకటించారు. అదేవిధంగా బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు బూడిద లింగయ్యయాదవ్ రూ. 25వేలు అందజేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత వట్టికోటి శేఖర్, వైఎస్ ఎంపీపీ అనంత వీణలింగస్వామి, విద్యుత్‌శాఖ డీఈ శంకరయ్య, పగిళ్ల భిక్షం, ఆనగంటి కృష్ణ, పాలకూరి కిరణ్‌గౌడ్, బాతరాజు సత్తయ్య, మాలిగ యాదయ్య, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

శివలీలకు కాకతీయ నంది అవార్డు ప్రదానం


అవార్డు అందుకుంటున్న శివలీల

కనగల్ : మండల కేంద్రానికి చెందిన ఆర్ఎంపీ, సామాజిక కార్యకర్త, జనమైత్రి ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు కంబాల శివలీల ఇటీవల కాకతీయ నంది పురస్కారానికి ఎంపికైన విషయం తెలిసిందే. ఆదివారం వరంగల్‌లో కన్నతల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాకతీయ నంది అవార్డుల ప్రదానోత్సవంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండమీది రాజన్ చేతుల మీదుగా ఆమెకు ఈ అవార్డు అందజేసారు. ఇప్పటికే పలు రకాల సామాజిక కార్యక్రమాల్లో పాల్గొన్నందుకు గాను ఆమెకు అబ్దుల్ కలాం అవార్డు, పుడమి రత్న, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మజ్యోతిబాపూలే, ఉత్తమ మహిళా అవార్డు దక్కాయి. సామాజిక సేవలను గుర్తించి కాకతీయ నంది అవార్డును అందజేసినకన్నతల్లి ఫౌండేషన్ సంస్థకు శివలీల ధన్యవాదాలు తెలిపారు. మునగాల సురేందర్‌రావు, మురుపల్లి రవి, చకిలం స్వప్న శ్రీనివాస్, బత్తిని వసుంధర పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

చండూరు : రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చేవరకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మునుగోడు క్యాంపు కార్యాలయంలో కస్తాల గ్రామానికి చెందిన బీజేపీ వార్డు సభ్యులు జాల కీర్తన రామకృష్ణ, గంట యాదయ్య ఆధ్వర్యంలో 50 కుటుంబాలు, పడమటితాళ్లకు చెందిన 10 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఊహించనివిధంగా అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటల వెంకన్న, కస్తాల సర్పంచ్ మెండు ద్రౌతదమ్మ వెంకటరెడ్డి, ఎఫ్ఎస్‌సీఎస్ వైస్ చైర్మన్ గుండమల్ల శ్రీను, ఉప సర్పంచ్ ఉరుగుండ్ల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ వెంకటేశం, మాజీ సర్పంచ్ వెంకటేశం, కో ఆప్షన్ మెంబర్లు మెరుగు అంజయ్య, బ్రహ్మానందరెడ్డి, రవి, జాల వెంకన్న, రాంబాబు, బండి సైదులు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల త్యాగాలు మరువలేనివి

చిట్యాల : ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఉద్యమకారుల త్యాగాలు మరువలేనివని తెలంగాణ ఉద్యమ నాయకుడు కూనురు సంజయ్‌దాస్‌గౌడ్ అన్నారు. చిట్యాలలో ఆదివారం జరిగిన తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానికి కృషి చేస్తామని తెలిపారు. ఉద్యమకారులు కొల్లోజు శ్రీనివాస్, జోగు అశోక్, మేడి రవీందర్, గోపగోని నర్సింహ, బండారు శంకరయ్య, కూనూరు శంకర్‌గౌడ్, వెల్మర్తి రాజు, చికిలంమెట్ల మెహర్ బాబు, జమాల్, జోగు లింగస్వామి, అనంతయ్య, ఓర్సు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎంపీ కోమటిరెడ్డి ఆర్థికసాయం

నల్లగొండ : పట్టణంలోని 3వ వార్డుకు చెందిన కంచర్ల గోపమ్మ, 35వ వార్డుకు చెందిన వేపాకుల మారయ్య మృతిచెందగా వారి మృతదేహాలను ఆదివారం కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పంపిన రూ.10 వేల చొప్పున నగదును బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇటికాల శ్రీను, కత్తుల కోటి, గాలి నాగరాజు, మామిడి కార్తీక్, రాజు, జానీ తదితరులు ఉన్నారు.

'నేతి'ని కలిసిన చిరుమర్తి

నకిరేకల్ : శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్‌ను ఆదివారం నకిరేకల్‌లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు.

ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవం

జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ జెండా ఎగురవేశారు

– సాక్షి నెట్‌వర్క్


నల్లగొండ టూటౌన్ : బీఆర్ఎస్ కార్యాలయంలో వేడుకల్లో పాల్గొన్న నాయకులు


నకిరేకల్ : జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య


జెండాకు వందనం చేస్తున్న ఎస్పీ అపూర్వరావు


కేతేపల్లి : జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ శేఖర్


చిట్యాలలో..


నార్కట్‌పల్లి : జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ


కనగల్ : జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ కరీంపాష


కట్టంగూర్‌లో..


చండూరు : జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ


మర్రిగూడ : జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ


నల్లగొండ : వేడుకల్లో పాల్గొన్న జెడ్పీ వైర్మన్ బండా నరేందర్‌రెడ్డి


మునుగోడు : జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల


నల్లగొండ టూటౌన్ : నీలగిరి మున్సిపల్ కార్యాలయంలో..

సాయుధ పోరాట అమరులకు నివాళి


నకిరేకల్ : పోరాట యోధుల సతీమణులను సత్కరిస్తున్న ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి



చిట్యాల: గుండ్రాంపల్లిలో అమరవీరుల స్థూపానికి నివాళులర్పిస్తున్న ఉద్యమకారులు

నకిరేకల్ : తెలంగాణ పోరాటంలో కమ్యూనిస్టులే వారసులను సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా నకిరేకల్‌లో ఆదివారం అమరవీరుల ఫొటోలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అమరులు సతీమణులను సత్కరించి మాట్లాడారు. సీపీఎం మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కందాల ప్రమీల, బొజ్జ చిన వెంకులు, వంటిపాక వెంకటేశ్వర్లు, మర్రి వెంకటయ్య, మారయ్య, ప్రకాష్‌రావు, కొప్పుల అంజయ్య, నాగమణి, ఇందిరా, వంటిపాక కృష్ణ, ఏర్పుల తాజేశ్వర్, సాబాదు భిక్షంరెడ్డి, ఆదిమళ్ల సుధీర్, పరమేషం, బక్కయ్యపాల్గొన్నారు.

చిట్యాల : తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలోని తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల స్థూపానికి ఆదివారం సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, కాటం వెంకటేశం పాల్గొన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో చిట్యాల, వట్టిమర్తి, వెలిమినేడు, పిట్టంపల్లి, గుండ్రాంపల్లి గ్రామాల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో అవిశెట్టి శంకరయ్య, అర్రూరి శ్రీను, నారబోయిన శ్రీనివాసులు, ఐతరాజు నర్సింహ, కత్తుల లింగస్వామి, జిల్లా లక్ష్మయ్య, బొడిగె సైదులు, జిల్లా సత్యం, అద్దెల లింగారెడ్డి, గోలి గణేశ్, రాపోలు పరమేష్, గోలి మహేష్, గోపగోని లింగస్వామి, ఆవుల సుందర్, గోపగోని అంజి, నమ్ముల కృష్ణ, అశోక్ పాల్గొన్నారు.

కేతేపల్లి : తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించి ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తున్న బీజేపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. కేతేపల్లి మండలంలోని కాసనగోడు, బొప్పారం గ్రామాల్లో తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని అమరులైన వారి స్మారక స్థూపాల వద్ద సీపీఎం నాయకులతో కలిసి ఆదివారం ఆయన నివాళులర్పించి మాట్లాడారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చినవెంకులు, రాచకొండ వెంకన్న, సీహెచ్.లూర్దుమారయ్య, కోట లింగయ్య, చెరుకు సత్తయ్య, శ్రీను, గుండగాని భాగ్యమ్మ పాల్గొన్నారు.

నల్లగొండ రూరల్ : వెట్టిచాకిరీ నుంచి విముక్తి కల్పించింది ఎర్ర జెండానే అని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా ఆదివారం అప్పాజీపేటలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా సాయుధ పోరాటయోధుడు ఎర్రబోతు రాంరెడ్డి స్తూపం వద్ద నివాళులర్పించారు. హాశం, నలప రాజు సైదులు, సత్యనారాయణ, భూపాల్, అంజయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నల్లగొండ టూటౌన్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి అన్నారు. స్వచ్ఛతా హాయ్ సేవ, ఇండియన్ స్వచ్ఛతా లీగ్ 2.0 కార్యక్రమంలో భాగంగా ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛత ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుంచి పెద్ద గడియారం సెంటర్ వరకు మున్సిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది, విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా పానగల్‌లోని ఛాయా సోమేశ్వర ఆలయం ఆవరణలో పరిశుభ్రత, కోనేరులో నాచు, చెత్తను తొలగించారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, ఏసీపీ నాగిరెడ్డి, డీఈలు అశోక్‌కుమార్, వెంకన్న, స్వచ్ఛత టీం అంబాసిడర్ సురేష్ గుప్తా, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

నకిరేకల్ : పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరు పాటుపడాలని నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ కోరారు. అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా నకిరేకల్‌లో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సైకిల్ ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, కమిషనర్ బాలాజీ, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు ప్రగడపు


నకిరేకల్ : సైకిల్ ర్యాలీని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్

నవీన్‌రావు, యల్లపురెడ్డి సైదిరెడ్డి, పర్యావరణ పరిరక్షణ వేదిక అధ్యక్షుడు కనుకుంట్ల విద్యాసాగర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నగేష్, సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు.

చిట్యాల : మున్సిపాలిటీ కేంద్రాన్ని చెత్తరహిత, ప్లాస్టిక్ రహిత పట్టణంగా మార్చేందుకు పట్టణ ప్రజలంతా సహకరించాలని చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి కోరారు. స్వచ్ఛతా లీగ్ సీజన్ –2.0 కార్యక్రమంలో భాగంగా చిట్యాలలో ఆదివారం పట్టణంలో సర్వీస్ రోడ్లపై చెత్తను శుభ్రం చేసే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

నల్లగొండ : హైదరాబాద్‌లోని తుక్కుగూడలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ విజయభేరి బహిరంగ సభకు నల్లగొండ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎన్జీ కళాశాల నుంచి రాజీవ్ గాంధీ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. 200 కుపైగా వాహనాల్లో పార్టీ శ్రేణులు సభకు తరలివెళ్లారు. నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, నల్లగొండ జెడ్పీటీసీ వం


సభకు వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

గూరి లక్ష్మయ్య, తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జూకురి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో విమోచన ఉత్సవాలు

నల్లగొండ టూటౌన్ : తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఆదివారం నల్లగొండలోని బీజేపీ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు జాతీయ జెండా ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో మాదగాని శ్రీనివాస్‌గౌడ్, గోలి మధుసూదర్‌రెడ్డి, డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి, నిమ్మల రాజశేఖర్‌రెడ్డి, దాసోజు యాదగిరాచారి తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : బీజేపీ మండల, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలో ఆదివారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు యానాల శ్రీనివాస్‌రెడ్డి, పల్స శ్రీనుగౌడ్, నాయకులు గుడుగుంట్ల సాయన్న, చెనగాని సైదులు, బడిగె సైదులు, చెనగాని రాములు, రామ్మూర్తి, మైల శ్రీనివాస్, బ్రహ్మదేవర రవిశంకర్, చెవుగోని నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలలో..

చిట్యాల : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని చిట్యాల పట్టణంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కూరెళ్ళ శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించారు. అదేవిధంగా గుండ్రాంపల్లి, సుంకెనెపల్లి గ్రామాల్లో బీజేపీ ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ మైల నర్సింహ, రాచకొండ నరేష్, నర్సింగ్ వెంకటేశం, గరిషె లింగస్వామి, నీల నర్సింహ, కుక్కల నాగరాజు, జిట్ట కృష్ణ, గంజి గోవర్ధన్, సుంచు శ్రీను, చెన్నోజు సాయికిరణ్‌చారి, బల్గూరి వెంకటేష్, బుంగ రాజేందర్ పాల్గొన్నారు.


నల్లగొండ టూటౌన్ : జెండా ఆవిష్కరిస్తున్న కంకణాల శ్రీధర్‌రెడ్డి


నకిరేకల్ : జెండా ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

కట్టంగూర్ : బీజేపీ ఆధ్వర్యంలో కట్టంగూర్‌లో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు ముడుసు భిక్షపతి జాతీయ జెండా ఎగురవేశారు. కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి కోమటి భాస్కర్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పాదూరి వెంకట్‌రెడ్డి, నాయకులు గున్నాల నాగరాజు, సైదులు, సుధాకర్, హన్మంతు పాల్గొన్నారు.

బాధితులకు చేయూత

మర్రిగూడ : మండలంలోని శివన్నగూడ గ్రామానికి చెందిన ఆకుల యాదయ్య అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. యాదయ్యకు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి చొరవతో మంజూరైన రూ.60వేల సీఎం సహాయ నిధి చెక్కును కుటుంబ సభ్యులకు ఆదివారం బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చెరుకు లింగంగౌడ్ అందజేశారు.

నాంపల్లి : మండలంలోని ముష్టిపల్లి గ్రామానికి చెందిన అందేకార్ మోతీలాల్ ఇటీవల మృతి చెందాడు. అదేవిధంగా ఆదివారం గ్రామానికి చెందిన పుట్ట రాములు, ఆరగంటి లింగయ్య మరణించారు. స్థానిక జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి బాధిత కుటుంబాలను పరామర్శించి రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట స్థానిక సర్పంచ్ గుండాల అంజయ్య, మాజీ వైస్ ఎంపీపీ బొల్లంపల్లి కవితవెంకటేశ్వర్లు, వెంకటయ్య గౌడ్ తదితరులున్నారు.

శాలిగౌరారం : రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై నల్లగొండలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న శాలిగౌరారం గ్రామపంచాయతీ పరిధిలోని పావురాలగూడెంకు చెందిన కదారి సందీప్ కుటుంబానికి తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ ఆర్థికసాయం అందజేశారు. ఎమ్మెల్యే పంపిన రూ.25 వేల నగదును స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఆదివారం హాస్పిటల్‌లో అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోదల సురేశ్‌రెడ్డి, రాపాక రాజు, బండారు మహేశ్‌లు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు..

మునుగోడు : మండలంలోని పలివెల గ్రామానికి చెందిన గోసుకొండ నర్సింహ అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం నర్సింహ మృతదేహాన్ని బీఆర్ఎస్ నాయకుడు నారబోయిన రవిముదిరాజ్ సందర్శించి నివాళులర్పించారు. అంత్యక్రియల నిమిత్తం బాధిత కుటుంబానికి రూ. 10వేల ఆర్థిక సహాయం అందచేశారు.

వార్డు సభ్యురాలి భర్తకు ..

కేతేపల్లి : గుడివాడ గ్రామానికి చెందిన వార్డు సభ్యురాలు గోలి చంద్రమ్మ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. ఆమె భర్త సీతయ్యతో పాటు గ్రామంలో పదో తరగతి చదివిన స్నేహితులు రూ.20వేలు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. జగన్నాథం, మహ్మద్‌జాన్, బి.సోమయ్య, జి.రాములు, సురేందర్, బుచ్చిరాములు, వెంకటేష్, జానయ్య, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత..

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణంలోని తిరుమలనగర్ కాలనీకి చెందిన జె.శ్రీనివాస్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. శ్రీనివాస్‌కు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 2 లక్ష 50 వేల ఎల్‌ఓసీని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆదివారం కుటుంబ సభ్యులకు అందజేశారు.

విశ్వకర్మ జయంతి వేడుకలు

నల్లగొండ టౌన్ : లోక కల్యాణం కోసం విశ్వకర్మ యజ్ఞం నిర్వహించడం అభినందనీయమని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక విశ్వబ్రాహ్మణ వసతి గృహంలో నిర్వహించిన విశ్వకర్మ యజ్ఞంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుత్తా మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ వసతి గృహానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే వసతిగృహానికి మధ్యాహ్న భోజనానికి నిధులు ఇస్తానని హామీ ఇచ్చారు. విశ్వకర్మ యజ్ఞ నిర్వహణ కమిటీ అధ్యక్షుడు కాసోజు శంకరాచారి, ప్రధాన కార్యదర్శి పెరికేటి వెంకటాచారి, కొల్లోజు సత్యనారాయణ, రాచకొండ గిరి, కూరెళ్ల రమణాచారి, నామోజు లింగాచారి, గొట్టిముక్కల చంద్రశేఖర్, బొడ్డుపల్లి బ్రహ్మచారి, కన్నెకంటి సత్యనారాయణ, దాసోజు శ్రీనివాసచారి, అబ్బోజు మదనాచారి, చొల్లేటి రమేష్, చొల్లేటి హరిప్రసాద్, పెందొట సోము, కూరెళ్ల మదనాచారి, చొల్లేటి లక్ష్మణాచారి, గుంటోజు బ్రహ్మచారి, రత్నాచారి, మాదగోని శ్రీనివాస్‌గౌడ్, కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : కార్పెంటర్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నకిరేకల్ పట్టణంలో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మెయిన్ సెంటర్‌లో సంఘం జెండాను ఎగురవేశారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, వైస్ చైర్‌పర్సన్ మురారిశెట్టి ఉమారాణికృష్ణమూర్తి, సంఘం పట్టణ అధ్యక్షుడు మోపూరి చంద్రమౌళి, వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ చైర్మన్ కంచర్ల బ్రహ్మచారి, చింతోజు నవీన్‌కుమార్, శ్రీరామోజు వెంకన్నచారి, లక్ష్మయ్య, మహేంద్రచారి, సతీష కమార్, బ్రహ్మచారి, సైదాచారి, రవీంద్రాచారి, మదనాచారి, వెంకటేషం, సుమన్, యాదగిరి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


నల్లగొండ టౌన్ : వేడుకల్లో పాల్గొన్న గుత్తా సుఖేందర్‌రెడ్డి, తదితరులు

చిట్యాల : స్వర్ణకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం చిట్యాల పట్టణంలో విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ చిత్రపటానికి స్వర్ణకారుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు చొల్లేటి ఓంప్రకాష్‌చారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు చొల్లేటి వెంకటరమణ, రాజు, వెంకటేశ్వర్లు, నర్సింహాచారి, అంజయ్య, శ్రీకాంత్, జగన్ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : విశ్వకర్మ జయంతి వేడుకలను మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు కాసోజు శంకరమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ పెందోటి సోము, బేతోజు సత్యనారాయణ సిద్ధాంతి ప్రత్యేక పూజలు నిర్వహించి జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్దం వరలక్ష్మి రాంరెడ్డి, చొల్లేటి బ్రహ్మచారి, రమేష్, శ్రీనివాస్, సత్యనారాయణ, వెలకుర్తి నరసింహ, దేవరకొండ శ్రీనివాస్‌చారి, అర్చకులు ఉత్తరపల్లి అనంతాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకుల పంపిణీ

నల్లగొండ టౌన్ : మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నల్లగొండలోని సంఘం కార్యాలయంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు వాసుదేవుల వెంకటనర్సయ్య, జువాది ఇంద్రయ్య, శ్యాంసుందర్, ఎర్రమళ్ల భాస్కర్, వేణు, దయాకర్, కోట్ల రామలింగం, కంచపల్లి రవికుమార్ పాల్గొన్నారు.

మునుగోడు : కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మునుగోడులో కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ దాదాపు వెయ్యి మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. మహేష్, రామకృష్ణ, నవీన్‌రెడ్డి, పన్నింటి నరేందర్ రెడ్డి, బొడిగే అశోక్ గౌడ్, వీరమళ్ల కార్తీక్ గౌడ్, వేదాంతం గోపీనాథ్, దర్శనం వేణు, శివకుమార్ పాల్గొన్నారు.


మునుగోడు : విగ్రహాలు పంపిణీ చేస్తున్న శ్రీచరణ్

నకిరేకల్ : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నకిరేకల్‌లో ఆదివారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య 300 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ, ప్రతినిధులు యానాల మోహన్‌రెడ్డి, బొల్లం శోభాకృష్ణమూర్తి, రాంమోహన్‌రావు, గుర్రం అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా పబ్బు వెంకటేశ్వర్లు

కట్టంగూర్ : బీజేపీ మండల అధ్యక్షుడిగా పబ్బు వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఆదివారం నల్లగొండలో జరిగిన కార్యక్రమంలో వెంకటేశ్వర్లుకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ మైల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా అశోక్

చిట్యాల : పట్టణానికి చెందిన చికిలంమెట్ల అశోక్‌ను బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా నియమిస్తూ బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి ఆదివారం నల్లగొండలో జరిగిన కార్యక్రమంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి, నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ మైల నర్సింహ పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

మునుగోడు : మండల కేంద్రంలోని ఎస్ఎస్ఆర్ పాఠశాలలో ఆదివారం నల్లగొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నల్లగొండ ఐకాన్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ వైద్యులు ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో దాదాపు 500 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు యాదగిరి, కోశాధికారి శ్రీనివాసులు, బొమ్మ శంకర్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

నాంపల్లి : నాంపల్లి మండలాన్ని రెవెన్యూ డివిజన్ చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు చేస్తున్న రిలే దీక్షలు ఆదివారం 5వ రోజుకు చేరాయి. డివిజన్‌గా చేసేవరకు ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గాలెంక గురుపాదం, కోరే కిషన్, నాంపల్లి హనుమంత్, పంగా కొండయ్య తదితరులు పాల్గొన్నారు.